క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో బాధితులకు రూ. లక్ష 35 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో రవీందర్‌కు రూ. 60 వేలు, ఇందుమతికి రూ. 12 వేలు, ఏర్గట్ల రవికి రూ. 17 వేలు, ప్రవళికకు రూ. 11 వేలు, గాదారి లక్ష్మీకి, నడ్పి గంగయ్యకు రూ. 7 వేల చొప్పున, గంగారంకు రూ. 9 వేలు, జంగాల రాజుకు రూ. 12 వేల చెక్కులు మంజూరు కాగా అందజేసినట్లు వారు తెలిపారు. కిసాన్ ఖేత్ మండలాధ్యక్షుడు నర్సారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నర్సింగ్, తలకట్ల రామ్, జాగిరపు నర్సారెడ్డి, రమేష్, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూమయ్య, శేఖర్‌రెడ్డి, సాయారెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సహకారంతో 41 ఇళ్లు మంజూరైనట్లు వారు తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్, గ్రామ శాఖ అధ్యక్షుడు రొక్కం సంపత్‌రెడ్డి, భానుచందర్, ఉపాధ్యక్షుడు గంగాధర్, మాజీ ఎంపీటీసీ లింబాద్రి, జీసీ బాలయ్య, భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కామారెడ్డి సంతోష్, హేమంత్, బాలయ్య, రంజిత్, సుమన్, అఖిల్, మనోజ్, కుంట రమేష్, ప్రసాద్, నీరజ్, బసంత్, గంగాధర్, బాల్‌రాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ సిటీ: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ..పంచాయతీ కార్మికులకు 3 నెలలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వడంలేదన్నారు.సాగర్,రేఖ,ఆంజనేయులు,సాయిలు, పద్మ, పోశెట్టి, గంగారాం, లక్ష్మి, గంగామణి, దీవెన, సునీత తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



నిజామాబాద్ సిటీ: జిల్లాలో యుద్ధ ప్రతిపాదికన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మొక్కజొన్న కొనుగోలులో దళారి వ్యాపారులను అరికట్టాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వి.ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి మాట్లాడుతూ.. రెండు రోజులుగా వర్షాల్లో తడిసి ముద్దయిన మొక్క జొన్న పంటలను, ధాన్యాన్ని ఏఐయుకేఎస్, రైతు జేఏసీల ఆధ్వర్యంలో పరిశీలించినట్లు తెలిపారు. అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 1,617 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట పాడైందన్నారు. కార్యక్రమంలో ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి దేవారం, నాయకులు సురేష్, బాబన్న, దామోదర్, కిషన్, లింగారెడ్డి, ఆలూరు. గంగారెడ్డి, కిషన్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

తెగులు నివారణ చర్యలు చేపట్టాలి



ధర్పల్లి: వరి పంటలో తెగులు నివారణ చర్యలు చేపట్టాలని రుద్రూర్ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ రుద్రూర్ పరిశోధన కేంద్రం ద్వారా నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం కార్యక్రమంలో విత్తనాలు తీసుకొని వరి పంటలను సాగుచేసిన క్షేత్రాలను శుక్రవారం రుద్రూర్ శాస్త్రవేత్తలు రమేష్, రాకేష్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు ఏవో వెంకటేష్ , ఏఈవో మధుసూదన్ రైతులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో రుద్రూర్ వరి పరిశోధన స్థానం ద్వారా అందించిన నూతన వంగడాలను సాగు చేసిన క్షేత్రాలను కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. రుద్రూర్ కేంద్రం ద్వారా ఆర్‌డీఆర్-1200 అనే రకాన్ని రైతులకు 36 ఎకరాలకు అందించినట్లు ఏవో నర్సయ్య తెలిపారు.

జోరువానలో పారిశుద్ధ్య పనులు

- కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు
- రెండేళ్లుగా అందని రెయిన్‌కోట్లు, బూట్లు, చీరలు, నూనెలు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా వర్షం కురుస్తుంది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు వెయ్యిమందికి పైగా పారిశుద్ధ్య కార్మికులు ఉండగా, ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్నారు.వీరిలో 400 మంది మహిళలు ఉన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తెల్లవారుజాము ఐదు గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్మికులు డ్యూటీలో చేరుతున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రోడ్లు శుభ్రపరచడం, పిచ్చిమొక్కలు తొలగించడం,ఇంటింటి చెత్త సేకరణ చేయడం వంటి పలు పనులు కార్మికులు నిర్వహిస్తున్నారు.

సురక్షిత విధానాలేవి..

బల్దియాలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సురక్షిత విధానాలు పాటించాలని మున్సిపల్ చట్టం చెబుతోంది. మే నెలలోనే కార్మికులందరికీ రెయిన్‌కోర్టులివ్వాలి. పురుషులకు రెండు జతల బట్టలు (ప్యాంట్, షర్టు), మహిళలకు రెండు జతల చీరలివ్వాలి. పాదాలకు స్లిప్పర్స్, మోరీలు తీసేవారికి చేతులకు గ్లౌజ్‌లు, రెండు జతలు బూట్లు ఇవ్వాలి. సబ్బులు, నూనెలు కూడా సరఫరా చేయలేదు. పార్కుల్లో పనిచేసేవారికి గడ్డపార, పార, కొడవలి ఇవ్వకపోవడంతో కార్మికులే స్వయంగా సమకూర్చుకుంటున్నారు. వాటర్‌వర్క్స్‌లో పనిచేసేవారికి గ్లౌజ్‌లు, బూట్లు, టార్చ్‌లైట్లు కూడా ఇవ్వడం లేదు.



సీఎస్ఐ చర్చి పక్కన వర్షంలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

కార్మికులు వర్షానికి తడవకుండా రెయిన్‌కోటు వర్షాకాలానికి ముందే ఇవ్వాలి. , ఇంతవరకు రెయిన్ కోటు ఇవ్వలేదు. దాంతో కార్మికులు వర్షానికి తడుస్తూనే విధులు నిర్వహిస్తున్నారు.

గుర్తింపు కార్డులు ఏవీ..

బల్దియాలో పనిచేసే కార్మికులు, పారిశుద్ధ్య సిబ్బందికి ఐడీకార్డులు (గుర్తింపు కార్డులు) ఇవ్వడం లేదు.



రైల్వే కమాన్ వద్ద వానలో డ్యూటీ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు

దాదాపు 300 మంది కార్మికులు సమీప గ్రామాల్లోంచి బల్దియాలో పనిచేసేందుకు తెల్లవారుజామునే వస్తుంటారు. వీరిని పోలీసులు వారిస్తూ ఇబ్బందులుపెడుతున్నట్లు పలువురు వాపోతున్నారు. గుర్తింపుకార్డులుంటే ఇటువంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండవు.

కార్మికుల సంక్షేమం గాలికివదిలేశారు



ప్రతి కార్మికుడిని సురక్షితంగా ఉంచే బాధ్యత బల్దియా అధికారులదే. మే నెలలో ఇవ్వాల్సిన రెయిన్‌కోర్టులు ఇప్పటికీ ఇవ్వలేదు. పెద్దవయస్సు వారు, మహిళలు వర్షంలో తడుస్తూ డ్యూటీలు చేస్తున్నారు. వారికి కనీసం యూనిఫాంలు కూడా ఇవ్వడం లేదు. కమిషనర్‌ను కలిసి పలుమార్లు వినతిపత్రం ఇచ్చిన స్పందన లేదు.

–దండి వెంకట్, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు

త్వరలో యూనిఫాంలు ఇస్తాం



కార్మికుల సమస్యలు మా దృష్టికి వచ్చాయి. త్వరలోనే అందరికీ యూనిఫాంలు ఇస్తాం. అప్కోకు ఆర్డర్ ఇచ్చాం . దసరాకు ముందే అందిస్తాం, కార్మికులందరికీ ఐడీ కార్డులు సిద్ధంగా ఉన్నాయి. త్వరలోనే పంపిణీచేస్తాం.

–రవీంద్రసాగర్, అడిషనల్ కమిషనర్

గుంతలమయంగా రోడ్డు





ఆర్వోబీ వద్ద ఉన్న గుంతలు

- నత్తనడకన ఆర్వోబీ పనులు
- ఇబ్బందుల్లో వాహనదారులు

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్త నడకన సాగుతున్నాయి. వర్షానికే రోడ్డు చిత్తడిగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడతున్నారు. రాత్రివేళల్లో గుంతలు కనపడక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించాలి.

ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి

- ఇందూరులో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ వ్యాయామశాల ప్రారంభం



నిజామాబాద్ రూరల్: ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయమం తప్పనిసరి అని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహ కార్యదర్శి చింతల వెంకన్న, జిల్లా బజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర సంయోజకులు శివరాములు అన్నారు. శుక్రవారం నగరంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్ – బజరంగ్ దళ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన వ్యాయామశాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు దినేష్ ఠాకూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామశాల అంటే శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, ధైర్యసాహసం, ఐక్యత, సమాజ సేవలకు సంకేతమని పేర్కొన్నారు. ఉచిత వ్యాయమశాలను నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ, జిల్లా కార్యదర్శి గాజుల దయనంద్, రెబ్బ ఆనంద్, ధాత్రిక రమేష్, నాంపల్లి శేఖర్, రాంప్రసాద్ చటర్జీ, బాసొల్లా నీకేష్, తేలు శేఖర్జీ బజరంగ్‌దళ్ అఖిల్, ఇందూర్ సురేష్, సుధీర్ అఖిలేష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం

నిజామాబాద్ సిటీ : రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటామని నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు కళ్యాణమండపంలో ఇందూర్ డిచ్‌పల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..

ఈఎఫ్ఈవోలో 750 మంది రైతులు ఒక్కతాటిగా ఉన్నందున ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహకారం ఉంటుందన్నారు. సమావేశంలో డైరెక్టర్లు ఆకుల పాపయ్య, అగ్గు చిన్నయ్య, వేల్పూర్ భూమయ్య, కొట్టె గంగాధర్, మామయి రాజన్న, దేవాసామి, పెంటజీ, కష్టాగౌడ్, పద్మ, రజిత, సూర్య రెడ్డి,ఈ సాయరెడ్డి,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తరలించొద్దు

సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లిలో గల మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను ధర్పల్లికి తరలించవద్దని గ్రామస్తులు శుక్రవారం పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. పాఠశాల రేకుల షెడ్డులో కొనసాగుతుండటంతో తగినన్ని గదులు లేక విద్యార్థినులకు ఇబ్బంది అవుతుండటంతో పాఠశాలను ధర్పల్లికి తరలించాలని నిర్ణయించారు. దీంతో గ్రామస్తులు పాఠశాల ఎదుట ధర్నా చేశారు.

మండపాల వద్ద కుంకుమార్చనలు



ధర్పల్లిలో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నిజామాబాద్ రూరల్/ధర్పల్లి/డిచ్‌పల్లి/సిరికొండ : నగరంలోని దుర్గామాత మండపాల వద్ద శుక్రవారం లలిత త్రిపురసుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండపాల వద్ద నిర్వహించిన కుంకుమార్చనలో మహిళలు పాల్గొని పూజలు చేశారు. డిచ్‌పల్లిలోని పోలీస్ ఏడవ బెటాలియన్ శివారులోని దుర్గామాత శుక్రవారం అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



వినాయక్‌నగర్‌లో పూజలందుకుంటున్న అమ్మవారు



బెటాలియన్‌లో అన్నపూర్ణాదేవి అలంకరణలో దుర్గామాత

బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ దంపతులు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్పల్లి, సిరికొండ మండలాల్లో మండపాల వద్ద కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు పూజలు చేశారు.



హుస్సేన్‌నగర్‌లో..



బెటాలియన్ శివారులో పూజలు చేస్తున్న కమాండెంట్ సత్యనారాయణ దంపతులు భక్తులు

కాంగ్రెస్ పార్టీలో చేరిక

డిచ్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, డిచ్ పల్లి సొసైటీ చైర్మన్ రాంచందర్ గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు గొల్ల గోపాల్, మాజీ ఉపసర్పంచ్ ఆశారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్, డీసీసీబీ డైరెక్టర్ న్యాస రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కండువా వేసి ఆహ్వానిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

అలాగే సిరికొండ మండలం పాకాల గ్రామానికి బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐబీఎస్ఎస్ మండల అధ్యక్షులు రూప్ సింగ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రయ్య, గ్రామ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, బీజేపీ యూత్ గ్రామ అధ్యక్షులు మహేందర్, టీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ రూరల్ : పౌష్టికాహారం తీసుకుంటేనే గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు సూదం లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సంజీవయ్యకాలనీలో నిర్వహించిన పోషణ్ మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అలాగే అర్సపల్లి వివేకనంద యోగా కేంద్రంలో నిర్వహించిన పోషణ్ మాసంలో సూదం లక్ష్మి పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పట్టుచీరలను అందజేశారు. మాజీ కార్పొరేటర్ కవిత, ఐసీడీఎస్ పీడీ రసూల్‌బీ, సీడీపీవో సౌందర్య,సూపర్‌వైజర్ శ్రీప్రియ,విశాలదేవి, అంగన్‌వాడీ టీచర్‌సునీత, సిబ్బంది ఉన్నారు.



సంజీవయ్యకాలనీలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న లక్ష్మి, రసూల్‌బీ

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



వినాయక్‌నగర్‌లో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే



చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న బెటాలియన్ అధికారులు, సిబ్బంది

నిజామాబాద్ సిటీ/సిరికొండ/డిచ్‌పల్లి/నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. రజక సంఘాల నాయకులు ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోని ఐలమ్మ విగ్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన చాకలి ఐలమ్మ నేటి మహిళలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఏడో బెటాలియన్ డిచ్‌పల్లి లో కమాండెంట్ సత్యనారాయణఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శరత్ కుమార్, ఆర్ఐలు, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిన్నవాల్గోట్‌లో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రజక ఐక్య వేదిక నాయకులు



డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో..



మంచిప్పలో..

రైతులను వెంటాడుతున్న వాన భయం



సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో కోతకు వచ్చిన సోయాబీన్



నల్లవెల్లిలో నేలకొరిగిన వరిపైరు

ఇందల్వాయి: గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సెప్టెంబర్ చివరి వారంలో కూడా వర్షాలు తగ్గుముఖం పట్టకపోవడంతో కూరగాయల పంటలు దెబ్బతినడమే కాకుండా కోతకు వచ్చిన సోయాబీన్ పంటకూడా నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల వరిపైరు నేల కొరుగుతుండటంతో వర్షాలు తగ్గకపోతే మును ముందు మరింత నష్టపోయే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

అన్ని పంటలకు నష్టమే..

అధిక వర్షాలతో వరి,సోయ పంటలకే కాకుండా వాణిజ్య పంటలైన పత్తి,మిరప,పసుపు పంటలతో పాటు కూరగాయలకు తీవ్ర నష్టం వాటిల్లనుందని వ్యవసాయ అధికారులు అభిప్రాయపడుతున్నారు. వర్షాలకు కూరగాయల్లో ఎదుగుదల లోపించి పూత,కాత రాలిపోతుందని, పసుపు పంటలో నీరు నిలిచి వేరుకుళ్లు తెగుళ్లు, మబ్బులతో కూడిన వాతావరణంతో మర్రాకు తెగులు వ్యాప్తి చెందుతుందని తెలిపారు. పంటల్లో యాజమాన్య పద్ధతుల పాటించాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

వ్యవసాయ రంగానికి తొలి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి
- జాడిజమాల్‌పూర్‌లో సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన

బోధన్: వ్యవసాయ రంగ పటిష్టత కోసం ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు.గత ప్రభుత్వ హాయంలో పదేళ్లు విద్యుత్ సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్ గ్రామంలో రూ.2 కోట్ల 23 లక్షలతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు ఎమ్మెల్యే అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం 16 సబ్ స్టేషన్‌లు మంజూరు చేసిందన్నారు.ఇందులో బోధన్ నియోజకవర్గానికి మూడు సబ్ స్టేషన్‌లు వచ్చాయన్నారు. గ్రామంలో గ్రూప్ వివాదాలు వీడి కలిసి మెలిసి



జాడిజమాల్‌పూర్‌లో సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. గ్రామ నాయకుడు సుందర్ రాజ్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు, సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించారు ట్రాన్స్‌కో జిల్లా ఎస్ఈ రవీందర్, డివిజన్ డీఈ ముక్తార్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, డైరెక్టర్ శరత్, గ్రామ పెద్దలు ,సుందర్‌రాజ్, బాలస్వామి, గోగినేని నర్సయ్య, దేవదానం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాశంకర్, నాగేశ్వర్‌రావు, మందర్న రవి, అల్లె రమేష్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అట్రాసిటీ కేసుపై విచారణ

సిరికొండ: సిరికొండ పోలీస్ స్టేషన్‌లో శుక్రవా రం తాళ్లరామడుగు గ్రామానికి చెందిన నర్సయ్యపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి విచారణ చేశారు. ఘటన జరిగిన స్థలాన్ని ఏసీపీ సందర్శించారు. సాక్షులను విచారించినట్లు తెలిసింది. ధర్పల్లి సీఐ భిక్షపతి, ఎస్సై రామకృష్ణ ఉన్నారు.

మోటార్ సైకిల్ చోరీ

నిజామాబాద్ రూరల్: మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ చోరీ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.డిచ్‌పల్లి మండలం ధర్మా రం గ్రామానికి చెందిన పసుపుల సాయిబాబా న్యాల్‌కల్ గ్రామంలోని ఆర్‌కె కన్‌స్ట్రక్షన్స్‌లో సూ పర్‌వైజర్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 21న న్యాల్‌కల్ గ్రామంలో పంప్‌హౌజ్ వద్ద త న మోటార్ సైకిల్‌ను నిలిపి రోజువారీగా విధులకు వెళ్లాడు. ఆదేరోజు సాయంత్రం తిరిగివ చ్చేసరికి మోటార్ సైకిల్ కనిపించలేదు. ఎంత వెతికినా వాహనం ఆచూకీ లభించలేదు. దీంతో భాదితుడు శుక్రవారం పోలీసులకు ఫిర్యా దు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుక



నిజామాబాద్ సిటీ : రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుక లను ఎన్ఎస్‌యూ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో బర్త్‌డే కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు.నాయకులు సాయి, కిరణ్, శివ, హరీష్, అభిలాష్, గణేష్ ,ధనుష్,తేజ,రవి, పండు, రాజులున్నారు.

రక్తదాన శిబిరం

నిజామాబాద్ నాగారం: ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు(ఆర్ఆర్‌బీ) స్థాపించిన 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిజామాబాద్ రీజినల్ బిజినెస్ ఆఫీస్ ఆధ్వర్యంలో శుక్రవారం రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. రీజినల్ మేనేజర్ రంజిత్‌వారణాసి మాట్లాడుతూ నిజామాబాద్ రీజినల్ బిజినెస్ ఆఫీస్ పరిధిలోని మొత్తం 57



శాఖల ద్వారా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఈ ప్రాంత ప్రజలకు అద్భుతమైన సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి. ఆంజనేయులు, సీనియర్ మేనేజర్లు అజయ్‌కుమార్, అనిల్‌కుమార్, గౌతమ్‌రెడ్డి, సిబ్బంది, మేనేజర్లు, సిబ్బంది, బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారు.

వృద్ధురాలు, పిల్లలు అప్పగింత

ఖలీల్‌వాడి: నగరంలోని నాలుగో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇద్దరు పిల్లలు, వృద్ధురాలు తప్పిపోయారు. వీరిని వారి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఇద్దరు పిల్లలతో ఇంటి నుంచి బయటకు వచ్చిన వృద్ధురాలు మళ్లీ ఇంటికి వెళ్లడానికి ఇబ్బంది పడటంతో దేవిరోడ్డు చౌరస్తాలోని నిఖిల్‌సాయిహోటల్ వద్ద ఉండటంతో మహిళ కానిస్టేబుల్ గుర్తించి వారి ఇంటికి చేర్పినట్లు తెలిపారు.